ప్రజాశక్తి
శుక్రవారం 23 మే 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



టిడ్కో ఇళ్లల్లో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి -నెల్లూరు

ఎస్ పి జి. కృష్ణకాంత్ ఆదేశాలమేరకు నగర పరిధిలోని టిడ్కో ఇళ్లలో కార్డన్ సర్చ్ఆపరేషన్ నిర్వహించా రు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా గురువారం నగర పరిధిలోని భగత్ సింగ్ కాలనీలోని టిడ్కో హౌసెస్ లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.అదనపు ఎస్పి (అడ్మిన్) సి హెచ్. సౌజన్య ఆధ్వర్యంలో నలుగురు సిఐలు, 12 మంది ఎస్ ఐలు, సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 100 మందితో ఇళ్లలో తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 45 బైకులు స్వాధీనం చేసుకున్నారు.అనుమానితుల వేలిముద్రలు సేకరించారు.

కార్డెన్ సెర్చ నిర్వహిస్తున్న పోలీసులు

గులాం..సలాం గిరికే బదిలీలా..!

ప్రభుత్వ ఉద్యోగులు అధికార పార్టీ నేతలకు గులాం..సలాం గిరి చేస్తున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు...ఉన్నతాధికారులు మాటైనా పక్కన పెడతారేమో గాని అధికారపార్టీ నేతలు చెప్పిందే వేదంగా కొందరు అధికారులు నడుచుకుంటున్నారు...వారు ఎక్కడ చెబితే అక్కడ ...ఏం చెబితే అదే చేస్తున్నారు. గత ప్రభుత్వంలో అధికారులను సొంత కార్యకర్తల్లా ఉపయోగించారనే ప్రచారం సాగింది... ఇప్పుడు అంతకు భిన్నంగా ఏమీ కనిపించడం లేదు... అధికారపార్టీకి అనుకూలమైన అధికారికి మాత్రమే పోస్టింగ్‌లు ఇవ్వాలనే ఉద్దేశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కింద స్థాయి నేతలు చెప్పిందానికి ఎంపి, ఎంఎల్‌ఎలు తలలు ఊపుతున్నారు... అతను మన పార్టీ కాదు అంటే ఆ ఉద్యోగి పరిస్థితి అంతే సంగతులు... ఆఫీసు బాయ్ నుంచి ఉన్నతాధికారి వరకు సిఫార్సులుంటేనే బదిలీలు సాగుతున్నాయి.. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన బదిలీల్లో సుమారు 6 వేల సిఫార్సు లేఖలు ఎంఎల్‌ఎలు ఇచ్చారని తెలుస్తోంది. కొందరు ఎంపి, ఎంఎల్‌ఎలు అందరికీ సిఫార్సు లేఖలు ఇచ్చి తమకు కావాల్సిన అధికారుల పేర్లు ఫోన్లు చేసి చెప్పి బదిలీలు చేయించుకున్నారు. తాజాగా ఉద్యోగులు బదిలీల కోసం చోటా నేతలు, ప్రజా ప్రతినిధుల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారు. జూన్ 2 లోపు బదిలీ ప్రక్రియ ముగుస్తోందో లేదో చూడాలి..

- ◆నేతల చుట్టూ ప్రదర్శనలు
- ◆గతంలో 6 వేల సిఫార్సు లేఖలు
- ◆బాయ్ నుంచి ఉన్నతాధికారుల వరకు తిప్పలే
- ◆ఉద్యోగుల బదిలీల ప్రవాసనం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగం అంటే ఎవరైనా భయపడిపోయే వారు. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారినట్లు కనిపిస్తున్నాయి. చోటా నాయకుల నుంచే బెదిరింపులకు దిగుతున్నారు. వసతులున్న చోట , ఆదాయం వచ్చే ప్రాంతాల్లో పోస్టింగ్‌లు...నగరంలోనూ, లేదా దగ్గరగా ఉద్యోగం చేయడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ఎవరినో ఒకరిని పట్టుకొని తమకు అనుకూలమైన చోటకు బదిలీ చేయించుకోడానికి ఉద్యోగులు తహ తహ లాడుతున్నారు. గతంలో తమకు ఉన్న ఇబ్బందులు ఉన్నతాధికారులకు చెప్పుకొని పోస్టింగ్‌లు ఏయించుకునే వారు. ఇప్పుడు అదికారపార్టీ నేతలు చుట్టూ ప్రదర నృనలు చేసే పరిస్థితికి వచ్చారు. గత ప్రభుత్వంలోనూ, ఇప్పుడు రాష్ట్ర కేంద్రం నుంచి స్థానిక ఎంఎల్‌ఎ సిఫార్సు లేఖల ప్రకారమే బదిలీలు చేయాలనే ఆదేశాలు వచ్చినట్లు సమా చారం. ఎంపి,ఎంఎల్‌ఎల లేఖలకు ప్రాధాన్యత పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగుల పరిస్థితి ఎం ఎల్‌ఎలకు తెలియ కపోయినా స్థానికంగా ఉండే నేతలు సిఫార్సులు చేస్తున్నారు. ఇందులో కొందరు నేతలు జేబులు నింపుకుంటున్నారనే విమర్శలున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇటీవల బదిలీలు జరిగాయి. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో ఒక్కొ ఎంఎల్‌ఎ 500 నుంచి వెయ్యి సిఫార్సు లేఖలు ఇచ్చినట్లు సమాచారం. సుమారుగా ఆరు వేల లేఖలు అధికారులకు అందినట్లు తెలిసింది. కొందరు ఎంఎల్‌ఎలు ఒక్క పోస్టుకు ఒక్క లేఖ ఇవ్వగా , కొందరు అడిగిన వారందరికీ లేఖలు ఇచ్చి తరువాత తమ మనుషులు పంపి సరఫరేటుగా లేఖలు ఇప్పించారు. కొందరు నేరుగా ఉన్నతాధికారులకు ఫోన్లు చేసి తమకు అనుకూలమైన వ్యక్తులకు పోస్టింగ్‌లు ఇప్పించుకున్నారు. దీంతో అదికారులంతా "అయ్యా మీరు చెప్పినట్లే చేస్తాం మాకు అక్కడ పోస్టింగ్ ఇప్పించండి " అంటూ ప్రాధేయపడుతున్నారు. చోట నాయకులను పట్టుకొని ఎంపి, ఎంఎల్‌ఎల వద్ద సిఫార్సులు చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో ఎంఎల్‌ఎలు చెప్పినట్లు నడుచుకునే అధికారులకే ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుస్తోంది. నియమ నిబంధనలు పాటించకుండా, అధికారపార్టీ నేతలు చెప్పిందే వేదంగా కొందరు అధికారుల పనిచేస్తున్నారు. ఇప్పుడు బదిలీల్లోనూ తమ పోస్టింగ్‌ల కోసం ఉద్యోగులు నానా హైరా నా పడిపో తున్నారు.

ఉద్యోగుల బదిలీలు ఓ ప్రహసనం..!

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీల కోసం ఈనెల 15న జిఒ విడుదల చేసింది. 16 నుంచి జూన్ 2 వరకు బదిలీల ప్రక్రియ ముగించాలని ఆదేశాలు జారీ చేసింది. గత వారం రోజుల నుంచి ఉద్యోగులు అధికారపార్టీ నేతలు, ఉద్యోగ సంఘాల నేతల సిఫార్సుల కోసం పరుగులు పెడుతున్నారు. ఐదేళ్లు ఒకే చోట ఉన్న ఉద్యోగులు తప్పని సరిగా బదిలీ కావాల్సి ఉంటుంది. భార్య భర్తలు, వితంతవులు., అనారోగ్యం, వికలాంగులు. ఉద్యోగ సంఘాల నేతలకు కొంత ఊరట నిచ్చింది. ఏయే శాఖలో ఎన్ని పోస్టుల ఖాళీగా ఉన్నాయనే విషయం ఇప్పటికీ స్పష్టం కాలేదు. తెలిసిన మేరకు కొందరు ఉద్యోగులు తమ ప్రయత్నాల్లో వారు ఉన్నారు. బదిలీల ప్రక్రియలో నిబంధనలతోపాటు కీలకంగా అదికారపార్టీ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖకు ప్రాధాన్యత ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అనేక మంది ఎంపి, ఎంఎల్‌సి, ఎంఎల్‌ఎల లేఖలు సంపాదించుకునే పనిలో ఉన్నారు. ఇప్పటి వరకు కలెక్టరేట్‌లో బదిలీల ప్రక్రియకు సంబందించి ఎలాంటి ఫైల్స్ సిద్ధమైనట్లు కనిపించడ లేదు. జూన్ 2 లోపు ఈ ప్రక్రియ ముగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పటిలోపూ బదిలీలు పూర్తి చేస్తారా , ప్రభుత్వమే పొడిగిస్తుందా చూడాలి.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

పరిశ్రమల ఏర్పాటుకు సత్వర అనుమతులు

ప్రజాశక్తి -నెల్లూరు

పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధా న్యత దష్ట్యా వివిధ శాఖల అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబం ధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు ఎగుమతు ల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదల్కైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం మారుతీ ప్రసాద్ వివరించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయా శాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తొందరగా అనుమతులు ఇవ్వాలన్నారు.

నేడు టిడిపి మహానాడు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ జిల్లా మహానాడు నేడు నగరంలోని విపిఆర్ కన్వెక్షన్ సెంటర్‌లో జరగనుంది. ఉదయం 9 గంటలకు నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఆపార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొనే ఈ మహానాడులో మంత్రుల, ఎంపిలు, ఎంఎల్‌సి,ఎంఎల్‌ఎలు హాజరు కానున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు.

రేషన్ వాహనాలు కొనసాగించాలి: బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : పేదల సంక్షేమాన్ని అడ్డుకోవడంలో భాగంగానే ఎండియు వాహనాలు రద్దు చేశారని కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ బుర్రా. మధుసూదన్ యాదవ్ విమర్శించారు. గురువారం ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. పేద ప్రజలకు ఇంటి వద్దనే రేషన్ అందించాలని మంచి సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ఎం.డీ.యు వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. పేదలకు జగన్ ప్రభుత్వం చేసిన ప్రతి మంచిని తుడిచివేయాలనే లక్ష్యంతోనే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఏమాత్రం ప్రయత్నం చేయటం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎం.డీ.యు వాహనాలను నిలిపివేయటాన్ని వెనక్కి తీసుకోవాలని బుర్రా డిమాండ్ చేశారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణ పరిధిలోని దివివారిపాలెం గ్రామంలో 220 కె.వి సబ్ స్టేషన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న 100ఎంవిఎ సామర్థ్యంతో కూడిన నూతన ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణానికి గురువారం ఉదయం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ ఇలాంటి 100ఎంవిఎ అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతంలోని విద్యుత్ సరఫరా మరింత నాణ్యతగా, నిరవధికంగా అందించవచ్చునని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షేక్ అమీన్, సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, సివిల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధీర్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, 220 కెవి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవితేజ, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

చిన్నారులకు వ్యాక్సిన్ తప్పనిసరి

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులందరికీ ఎంఆర్ (మీజి ల్స్, రూబెల్లా టీకా) వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయాలని కలెక్టర్ ఆనంద్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ వారి ఛాంబర్‌లో ఎంఆర్ వ్యాక్సి నేషన్‌పై జిల్లా టాస్క్‌ఫోర్సు కమిటీ సమావేశం నిర్వ హించారు. తొలుత జిల్లాలో తట్టు, పొంగు, రూబెల్లా వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలు, చిన్నా రులకు అందించిన టీకాల వివరాలను జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ తట్టు, పొంగు వ్యాధుల నివారణ టీకాలు వేసుకోకుండా వున్న చిన్నారులను గుర్తించి ప్రతిఒక్కరికీ టీకాలు వేయాలన్నారు. తట్టు, పొంగు కేసులు నమోద్కైన ప్రాంతాల్లో ముమ్మరంగా సర్వే చేసి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, ఐసిడిఎస్ పిడి సువర్ణ, డిసిహెచ్ఎస్ పరిమళ, మెప్మా పిడి లీలారాణి, ఐటిడిఎ పివో మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ , డాక్టర్ మౌనిక ఉన్నారు.

విద్యుత్ బకాయిలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి -నెల్లూరు : విద్యుత్ అధికారులందరూ రెవెన్యూ వసూళ్లపై దష్టి సారించాలని రెవిన్యూ వసూళ్లు చేస్తేనే సంస్థ పురోభి వద్ధి చెందుతుంది అని ఎస్.ఈ. వి.విజయన్ అన్నారు . జిల్లాలోని ఇంజనీరింగ్ అధికారులు అకౌంట్స్ విభాగపు అధికారులతో టెలీకాన్ఫెరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ తో ఆక్వా రైతులకు విద్యుత్ ను అందిస్తున్న ఇంకా బకాయిలు ఉంటున్నాయని వెంటనే వసూళ్లు చేయాలని ఆదేశించారు. సూర్యఘర్ పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి ఇంకా ఎక్కువుగా తీసుకెళ్లాలని తెలిపారు. సూర్య ఘర్, కుసుమ్, ఈవి ఛార్జింగ్ స్టేషన్స్ నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి. మురళీ పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం

కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలనికలెక్టర్ ఒ ఆనంద్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరే ట్లోని తిక్కన ప్రాంగణం లోజిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద భూ సేకరణ విషయమై రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా లోని ఎన్ హెచ్ ఎ ఐ , రైల్వే, ఆర్ ఓ బి లు, ఆర్ అండ్ బి రోడ్లు, ఎ పి ఐ ఐ సి, మెగా ఇండస్ట్రియల్ హాబ్ మొదలైన ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా అవార్డు చేసిన భూములకు సంబంధించి పొజిషన్ పూర్తయి, చెల్లింపులు జరగని వారి విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కొన్నిచోట్ల ముటేషన్స్ పెండింగ్ లో ఉన్నట్లుగా గుర్తించామన్నారు. అవార్డు అయ్యాక, చెల్లింపులు చేసిన తర్వాత ముటేషన్స్ కూడా పూర్తిచేస్తేనే ఆయా భూములను సంబంధిత ప్రాజెక్టు వారికి పూర్తి స్థాయిలో అందజేసినట్లు అవుతుందన్నారు. కావున వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు పూర్తిచేసి ఆయా ప్రాజెక్టుల పనులు పురోగతి సాధించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారులు కషి చేయాలన్నారు. అభివద్ధి ప్రాజెక్టులను పట్టాలెక్కి చ్చేందుకు ప్రభుత్వం కతనిశ్చయంతో ఉన్నందున, అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటీవీ శాఖాధికారి కె మహబూబ్ భాష, ఎ పి ఐ ఐ సి జోనల్ మేనేజర్ శివ కుమార్, నెల్లూరు , ఆత్మకూరు, కావలి ఆర్డీఓలు అనూష, పావని, వంశీకష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హుస్సేన్ సాహెబ్, ఆర్ అండ్ బి ఎస్ ఇ గంగాధర్, సోమశిల ప్రాజెక్టు ఎస్ ఇ వెంకట రమణా రెడ్డి , ఎన్ హెచ్ ఎ ఐ ప్రతినిధులు, వివిధ ప్రాజెక్టుల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

పత్తి ధరలు ఢమాల్..!

ఆందళనలో రైతులు

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరులోని పత్తి కొనుగోలు మార్కెట్లో పత్తి ధరలు పడిపోయాయి. దీంతో పత్తి సాగు రైతులు ఆందోళన చెందుతున్నారు మే నెల మొదటి వారంలో క్వింటా పత్తి రూ. 8వేలు పలకగా మే రెండో వారంలో రూ. 7వేలకు పడిపోయింది. గత రెండు రోజులుగా క్వింటా పత్తి రూ. 6000 రూపాయలకు పడిపోయినట్లు గుడ్లూరు కు చెందిన పత్తి రైతులు తెలిపారు. వాతావరణంలో వచ్చిన మార్పులు కారణంగా గుడ్లూరు లో వర్షాలు కురవడంతో కోతకు వచ్చిన పత్తి పొలాలు వర్షపు నీటితో నిండిపోయింది, పచ్చి చెట్లు కూడా ఒరికిపోవడంతో వందలాది ఎకరాల్లో నష్టం సంభవించినట్లు రైతులు తెలిపారు. అకాల వర్షాలు కారణంగా నష్టపోయిన పత్తి రైతులకి నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు కోరుతున్నారు. గుడ్లూరు లో సుమారు ఎనిమిది వందల ఎకరాల్లో ప్రతి సాగు అయింది అకాల వర్షాల కారణంగా మూడు వంతులు పత్తి చేలు వర్షానికి దెబ్బతిన్నట్లు పత్తి సాగు రైతులు చెన్నారెడ్డి మహేష్ మాల కొండారెడ్డి కే మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.



'అపోలో' ఆస్పత్రిలో కాస్మోటిక్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు

నగరంలోని అపోలో స్పెషాలిటీ ఆస్పత్రిలో సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస రావు నేతత్వంలో ప్రత్యేకంగా కాస్మోటిక్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. క్లినిక్ ను గురువారం డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస రావు, యూనిట్ హెడ్ బాలరాజు ప్రారంభించారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అందాన్ని పెంపొందించు కొనేందుకు, వయస్సు పెరుగుదలతో ముఖంపై వచ్చే మార్పులను సరిచేసుకునేందుకు ఒకప్పుడు సెలబ్రిటీస్ మాత్రమే కాస్మోటిక్ సర్జరీలను చేయించుకునే వారని తెలిపారు. నేడు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో డాక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో అందరికీ అందు బాటు ఫీజులతో ఆ సేవలను ప్రారంభించిందని డాక్టర్ శ్రీరామ్ సతీష్ తెలిపారు. కాస్మోటిక్ సర్జీల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని డాక్టర్ శ్రీరామ్ సతీష్, డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. కాస్మోటిక్ సర్జరీలు 100 శాతం సురక్షితమని డాక్టర్ శ్రీరామ్ సతీష్, డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

మాట్లాడుతుఎన్న అపోలో వైద్యులు

ఆటో వర్కర్ యూనియన్ నూతన కమిటీ

ఆటో వర్కర్స్ యూనియన్
నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -నెల్లూరు : స్థానిక 32 వ డివిజన్ పరిధిలో, డైకస్ రోడ్డు సెంటర్‌లో జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ స్థానిక కమిటీని ఏర్పాటు చేసింది. సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ ఆటో కార్మికులు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే యూనియన్ సిఐటియు. కార్మికులు క్రమశిక్షణతో ఐకమత్యంగా యూనియన్ నిబంధనలకు లోబడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు 32 డివిజన్, డైకస్ రోడ్డు స్టాండ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

9 మందితో నూతన కమిటీ ఎన్నిక

గౌరవ అధ్యక్షులుగా ఎస్కే ఖలీల్, అధ్యక్ష కార్యదర్శు లుగా ఎస్కే సిద్దయ్య, ఎస్.కె షాన్వాస్‌లి లను ఎన్నుకు న్నారు. రూరల్ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎం. సుధాకర్, సంపత్, సత్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ నందన్

సెట్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించాలి

ప్రజాశక్తి -నెల్లూరు : నగరపాలక సంస్థ వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది మధ్య సెట్ కాన్ఫరెన్స్ ద్వారా విస్తతంగా సమావేశాలను నిర్వహించుకొని టెలి కాన్ఫరెన్స్ లు, వీడియో కాన్ఫరెన్స్‌ల ఖర్చులను తగ్గించాలని కమిష నర్ వై.ఓ నందన్ ఆదేశించారు. ఈ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శానిటేషన్ టౌన్ ప్లానింగ్ రెవెన్యూ విభాగాల అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు.డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీ ప్లానర్ హిమబిందు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన 'బుర్రా'

ప్రజాశక్తి-కందుకూరు : తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందుకూరు పార్టీ గురించి జగన్ బుర్రాను అడిగి తెలుసుకున్నారు.

సంతాప సభలో మాట్లాడుతున్న నాయకులు

వెంకోజి ఆశయాలను కొనసాగిస్తాం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం సిపిఎం నాయకులు వెంకోజీ ఆశయాలను ఆ పార్టీ నాయకులు కొనసాగించాలని జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన దామరమడుగు పంచాయతీ ఆర్అండ్ బి నగర్ గ్రామానికి చెందిన వంజి వాకా వెంకోజీ సంతాప సభలో గురువారం ఆయన పాల్గొని నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకోజీ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, స్థిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. జక్కా వెంకయ్య ను ఆదర్శంగా తీసుకొని పార్టీ లో చేరి సిద్ధాంతాలకు కట్టుబడి చివరివరకు పార్టీలోనే కొనసాగారు. వ్యవసాయ కూలీల రేట్లు పెంచే వరకు కృషి చేశారని తెలియచేశారు. ఆర్అండ్ బి నగర్ గ్రామంలో కనీస వసతులు లేక ఆ గ్రామ ప్రజలు ఆయనకు వివరించగా మౌలిక సదుపాయాలు సాధించేవరకు పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, జక్కా శేషమ్మ, గరికపాటి సురేష్, ప్రజా నాట్యమండలి కళాకారులు, పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

ముస్లిం పిల్లలకు ఉచిత ఖత్నాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో, స్థానిక క్రిశ్చియన్ కళ్యాణమండపం లో గురువారం 60 మంది పేద ముస్లిం పిల్లలకు ఉచిత ఖత్నాలు నిర్వహించడం జరిగింది...ఆద్యా టౌన్ కార్యదర్శి గుల్జార్ బేగం, పెద్ద మసీదు ఇమామ్ జహీర్ చేత (దువా)చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆవాజ్ జిల్లా నాయకులు ఎజ్దానీ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఆవాజ్ గౌరవ అధ్యక్షులు ఎం నాగేంద్ర , సిఐటియు రాష్ట్ర నాయకులు శివప్రసాద్ , సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మస్తాన్, సల్మాన్ ఖాన్, ఖలీల్, ఖలీల్, మున్నా, ఖాజా రహమతుల్లా, మహబూబ్ బాషా, ఆషీకీన్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఖత్నాలు చేయించుకున్న ముస్లిం చిన్నారులు

:సమగ్ర విచారణ జరపాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మైపాడు పంచాయతీలో నిధులు దుర్వినియోగం పై విచారణకు వచ్చిన అధికారి అవినీతి పరులకు కొమ్ముకాస్తు తూతూ మంత్రంగా విచారణ జరపడం బాధాకరమని మైపాడు గ్రామ వాసి చీమకుర్తి శ్రీనివాసులు రెడ్డి అన్నారు.గురువారంశ్రీనివాసులు రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. తాను 5నెలల క్రితం పూర్తి ఆధారాలతో మైపాడు పంచాయతీలో అవినీతి జరిగిందని డి పి ఓకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. విచారణ నిమిత్తం వచ్చిన అధికారి డి పి ఎల్ తూ తూ మంత్రంగా విచారణ జరిపి కార్యదర్శులను నామమాత్రపు మందలింపుతో వదిలేశార న్నారు.అవినీతిపరులకు సదరు అధికారి కొమ్ముకాస్తు విచారణను మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ఈ విచారణ వల్ల ఒరిగిందేమీ లేదని అసలు అర్జీ దారునికి విచారణ ఫలితం వివరించకుండానే సదరు అధికారి వెళ్లిపోయాడనీ ఆవేదన చెందారు. విచారణ కు హాజరైన కార్యదర్శులు 16 నెలలకు సంబంధించిన ఎం బుక్కులు తీసుకురాకపోవడం పై అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రసన్నకుమార్ రెడ్డి చేతికి శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-కోవూరు:కోవూరు మాజీ ఎంఎల్ఏ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి నేడు చేతికి సంబంధించిన గురువారం ఆపరేషన్ జరిగింది. (డాక్టర్.సామ్రాట్, ప్రవీణ ఎనేల్ హాస్పిటల్)లో దీనికి సంబంధించి 15 రోజులపాటు కచ్చితంగా విశ్రాంతిలో ఉండాల్సిన పరిస్థితి ఉందని డాక్టర్లు తెలిపారు. ఎవరికి అందుబాటులో ఉండరు (ఫోన్లో కూడా)కలవడానికి రావద్దని చెప్పారు. అంతే కాకుండా ఎవరూ కూడా ఫోను ద్వారావాట్సాప్ మెసేజ్, టెక్స్ మెసేజ్, కాల్స్ గాని చేయొద్దని ప్రసన్నకుమార్ రెడ్డి కార్యాలయం నుంచి తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కోవూరు: మండలం, ఇనమడుగు, వేగూరు 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని కోవూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మధుసూదన్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు.ఆర్ డి ఎస్ ఎస్ పనులలో బాగంగా కొత్త బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో ఇనమడుగు సబ్ స్టేషన్ పరిధిలోని ఇనమడుగు, చెర్లోపాలెం, లేగుంటపాడు పరిధిలో ఉదయం 8గంటల నుండి 9గం వరకు వేగూరు సబ్ స్టేషన్ పరిధిలో వేగూరు, మోడేగుంట, వడ్డిపాలెం తదితర గ్రామాలలో ఉదయం 09.00 గం నుండి మధ్యాహ్నం 12.00 గం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.వినియోగదారులు ఈ అంతరాయనికి సహకరించాలని కోరారు. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ఉద్యోగం నుంచి తొలగించాలి

ప్రజాశక్తి-కావలి:భారత ప్రధాన న్యాయమూర్తిని అవమానించిన వారిని ఉద్యోగం నుండి తొలగించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. గురువారం నిరసన తెలియచేసి ఆర్‌డిఒకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన బొంబాయి న్యాయ వాదుల సంఘం సన్మానంలోప్రధాన న్యాయమూర్తి ఎస్ఆర్ గవాయ్‌ని మహా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానిమహారాష్ట్ర డిజిపి , బొంబాయి పోలీస్ కమిషనర్ , బొంబాయి ఎస్పి ఎవరు కూడా వచ్చి ప్రోటోకాల్ పాటించలేదన్నారు. కనీసం మర్యాద పూర్వకంగా భారత ప్రధాన న్యాయమూర్తిని కలవలేదన్నారు. కలవక పోగా అవమానించారని తెలిపారు. ఈవిధంగా ప్రోటో కాల్ పాటించకుండా భారత ప్రధాన న్యాయమూర్తిని అంబేద్కర్ జన్మించిన మహారాష్ట్ర గడ్డ మీద అవమానం చేయడం భారత ప్రజలకు దళితుడ్కెన గవాయ్‌ని అవమానించడమేనని తెలిపారు. ప్రధాన న్యాయమూర్తికి అవమానం జరిగితే పట్టించుకోని అధికారులపై చట్టపరమైన చర్యతీసుకొని వారిని ఉద్యోగం నుండి తొలగించాలని తెలిపారు. భారత న్యాయవ్యవస్థకు జరిగిన అవమానంగా భావించాలని కోరారు. జరుగుమల్లి విజయరత్నం, సురేష్, ఆదెయ్య, తిరుపతి, జెడ్డా వాసు అనేకమంది పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

సోలార్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-సంగం:స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ టెక్నికల్ ఈఈ బాలచంద్ర సోలార్ పథకంపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో సోలార్ వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం సోలార్ వినియోగం పై సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు. పలువురు వినియోగదారులు ఏర్పాటు చేసుకున్న సోలార్ పలకలను పరిశీలించి.. దాని ఉపయోగంపై వినియోగదారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సోలార్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోలార్ పలకలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో విద్యుత్ ఆదాఅవుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఏడీఈ సతీష్, ఏఈ మన్మథరావు, సబ్ ఇంజనీర్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

కార్యక్రమానికి అతిరథ మహారథులు హాజరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ తెలుగుదేశం పార్టీ ఎన్టీ రామారావు ఆశయ సాధన తో పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.. ఆ కార్యక్రమానికి ఆత్మకూరు శాసనసభ్యులు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తో పాటు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ ధనుంజయ రెడ్డి,గిరి నాయుడు తదితరులు హాజరయ్యారు.. మహానాడు ముందు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించే మినీ మహానాడు కార్యక్ర మంలో భాగంగా నేడు ఈ కార్యక్రమం నిర్వహించారు.. కార్యక్రమ ంలో మొదట తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాం జలితో ఘననివాళులు అర్పించారు.. అనంతరం కార్యక్రమం ప్రారంభించి నియోజక వర్గంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.. మహానాడు కార్యక్రమం ఉద్దేశించి మంత్రి ఆనం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్టీ రామారావు గారి ఆశయ సాధన తో పనిచేస్తుందని గొప్ప ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పనిచేస్తున్నారని వారి పనితీరుకు నిదర్శనం ఈరోజు ఇక్కడ జరుగుతున్న మినీ మహానాడు కార్యక్రమానికి హాజరైన భారీ జనమే అని తెలిపారు.. ఎన్టీ రామారావు ఆశయాలతో చంద్రబాబు నాయుడు గొప్ప కార్యదీక్షతో తామంతా కలిసికట్టుగా పని చేయాలని కార్యకర్తలను మంత్రి ఆనం కోరారు.. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుండి ఆ పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ ఎంతో కార్యదీక్షతో పనిచేసే కార్యకర్తలు ఉన్నారని తాను తెలుగుదేశం పార్టీలో ఎంపీగా గెలవడం ఎంతో సంతోషంగా భావిస్తున్నానని తెలిపారు.. ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి ఆనం రామనారాయణరెడ్డి చేసినంత అభివృద్ధి తెలుగుదేశం పార్టీలో ఎవరు చేయలేదని ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త ఆనం రామనారాయణరెడ్డికి మద్దతుగా ఉంటూ తెలుగు దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఆత్మకూరుకు ఆనం రామనారాయణ రెడ్డి దొరకడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదష్టమని ఆత్మకూరు అభివృద్ధి కోసం ఏ శాఖ నుండైనా నిధులు తెచ్చే సత్తా ఉన్న నేత ఆనం అని అటువంటి వ్యక్తికి మనం నిత్యం వెన్నంటే ఉండాలని తెలిపారు... కార్యక్రమం ఉద్దేశించి మిగిలిన నేతలు పార్టీ కార్యకర్తలు మాట్లాడారు..తమ మండలాలలో ఉన్న ప్రధాన సమస్యలను మహానాడులో పార్టీ నేతలు మంత్రి గారికి తెలిపారు.. వాటి వివరాలను మంత్రి ఆనం నమోదు చేసుకున్నారు.. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆత్మకూరు నియోజవర్గంలో వివిధ శాఖలలో అభివద్ధి పనుల కోసం కేటాయించిన నిధుల గురించి పనుల వివరాల గురించి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సభలో వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గం అభివద్ధి కోసం నిరంతరం శ్రమించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సహకారంతో ప్రజలు కోరుకున్న ప్రతి ఒక్క పని చేసేందుకు తాను సిద్ధంగా ఉంటానని తెలిపారు.. కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి ఆత్మకూరు నియోజవర్గం నుండి భారీగా తరలి వెళ్లేందుకు ఈ మినీ మహానాడు కార్యక్రమంలో దిశ నిర్దేశ చేశారు.. ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి , టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి , మండల అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమీ శైలజా రెడ్డి, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు , బుజ్జి రెడ్డి , జయకర్, , పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు..


మినీ మహానాడుకు చేరిన టిడిపి నాయకులు

ప్రయాణ సౌకర్యాలు లేక ఇక్కట్లు...

ప్రజాశక్తి-బిట్రగుంట బోగోలు మండలంలో మొత్తం 16 పంచాయతీలు ఉన్నాయి. వాటిలో మేజర్ పంచాయతీలు రెండు ఉన్నాయి. సుధీర ప్రాంతాలకు ప్రయాణించడానికి అనువైన మార్గం రైల్వే మార్గం ఒకటి. రెండవది బస్సు మార్గం ద్వారా ప్రయాణించాలి, కరోనా సమయంలో బిట్రగుంటలో రైల్వే స్టేషన్ లో ఆగవలసిన చాలా ఎక్స్ ప్రెస్ ,ప్యాసింజర్ల రైళ్లను నిలిపివేయడంతో ఎక్కువ శాతం ప్రజలు బస్సులపై ఆధారపడవలసి వస్తుంది. బిట్రగుంటలో బస్టాండు లేకపోవడంతో కప్పరాల తిప్ప సెంటర్లో బస్సు కోసం ప్రజలు పడి కాపులు కాస్తున్నారు. కావలి నుండి నెల్లూరుకు వెళ్లే ఆర్డినరీ బస్సు సర్వీసులు తప్ప ఎక్స్ ప్రెస్ బస్సు లేకపోవడంతో ప్రయాణికుల బాధలు వర్ణాతీతం. ఒక బస్సు పోయిందంటే కనీసం అరగంటకు పైన బస్ కోసం వేచి చూడవలసి పరిస్థితి ఉంది. బస్సు కోసం కప్పరాల తిప్ప సెంటర్లో గంటల కొద్ది పిల్లల్ని వేసుకొని వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, జిల్లా ఆర్టీసీ ఉన్నత అధికారులు చొరవ తీసుకొని కప్పరాల తిప్ప సెంటర్లో ఎక్స్ప్రెస్ బస్సులను నిలిపితే ఆర్టీసీ బస్సులకు ఆదాయం కూడా పెరుగుతుందని, గ్రామస్తులు కోరుతున్నారు. సరైన టైమ్‌కు బస్సులు రాక రైల్వే ట్రైన్లు లేక ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు ఉపాధి కోసం పక్క ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చొరవ తీసుకొని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బిట్రగుంటకు ఎక్స్ప్రెస్ బస్సులను నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బస్సులు కోసం వేచియున్న ప్రయాణికులు

హంస వాహనంపై కామాక్షితాయి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన భక్తుల కొంగు బంగారం కోర్కెలు తీర్చే కల్వవల్లి జొన్నవాడ గ్రామంలో పినాకిని నదీ తీరాన కొలువైన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవరోజు గురువారం అమ్మవారు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను గ్రామంలో తిరుచా ఉత్సవం నిర్వహించారు. రాత్రికి స్వామి అమ్మవార్లను హంస వాహనంపై కొలువు తీర్చి పూలతో శోభాయమానంగా అలంకరించి విద్యుత్ దీపాలంకరణ నడుమ మేళతాళాలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరిస్తున్నాయి. చిన్నారుల నత్యాలు నాటకాలు తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

నేడు రావణ సేవలో కామాక్షితాయి

శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి శుక్రవారం రావణ సేవ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ కార్యనిర్వాహ ణాధికారి ఆర్వ భూమి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇంటి వద్ద ఇచ్చే రేషన్‌ను ఆపొద్దు

ప్రజాశక్తి-కావలి.

ఏ ప్రభుత్వం ప్రవేశపెడితే ఏమి , పేదలకు రేషన్ సరకులను లబ్ధిదారుల ఇళ్లవద్దకే పంపిణీ చేసే పద్ధతిని కొనసాగించడం ప్రభుత్వానికి ప్రజాభిమానం పొందడానికి గొప్ప అవకాశం అవుతుందని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండశారద ఒక ప్రకటనలో కోరారు. కొత్తగా ఏ మార్పులు చేసినా , అవి ప్రజల ప్రయోజ నాలకు ముప్పు కల్గించరాదు . గతంలో సామాజిక పెన్షన్లు , ప్రభుత్వ పథకాలను ప్రజలవద్దకే చేర్చే వాలంటీర్ వ్యవస్థ ఉండేదన్నారు.. ప్రభుత్వం ప్రజలకు దగ్గరగా ఉండేదని, కొత్త ప్రభుత్వం చేసేఏమార్పుఅయినా , ప్రజల ప్రయోజనాలకు ఆటంకం కల్గించరాదన్నారు . రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను రద్దుచేసి ప్రజాప్రయోజనాలకు భంగం కలిగించిందని ప్రజలు ఆక్రోశిస్తుంటే .,మరో అడుగేసి , ఇంటింటికి రేషన్ అందజేసే ఎం డి యు వాహనాలను తొలగిస్తున్న దనే వార్త పేద బడుగు బలహీన వర్గాలు , వృద్ధులు , వికలాంగులు వర్గాల్లోఆందోళనకల్గిస్తున్నదన్నారు. . రేషన్ షాపుల వద్ద గంటల తరబడి క్యూల్లో ఎండల్లో వానల్లో చలిలో నిలబడాలనే భయాన్ని కలిగిస్తున్నది . ముఖ్యమంత్రి ఈ నిర్ణయాన్ని పున్హ పరిశీలించి , వినియోగదారులకు కల్గిన ఆందోళనను తొలగించి " ఇళ్ల వద్దకే రేషన్ పంపిస్తామని " హామీ ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

పిజిఆర్ఎస్ పిటీషన్లపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు:మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి పీజీ ఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారంపై సంబంధిత గ్రామాల రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో ఆ అర్జీలకు తగు పరిష్కారం చూపాలని తహశీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన గంగవరం గ్రామంలో వచ్చిన పీజీఆర్ఎస్ పిటీషన్లపై పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ రెవెన్యూ అధికారి వారి వారి పరిధిలో వచ్చిన అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపడం సరికాదన్నారు. ఈ సందర్భంగా ఆయన గంగవరం గ్రామ రెవెన్యూ అధికారి మల్లికార్జునకు పలు సూచనలు చేశారు.

హుండీ చోరీ

ప్రజాశక్తి-అనంతసాగరం:మండలంలో మరోసారి దొంగలు రెచ్చి పోయారు. పాత దేవరాయపల్లిలోని పోలేరమ్మ గుడిలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీని ఎత్తుకెళ్లినట్లు గ్రామ స్తులు తెలిపారు. హుండీలో సుమారు రూ.5వేలు ఉంటుందని తెలిపారు. గతంలో కూడా దేవాలయంలో చోరీ జరిగిన విషయం విధితమే.

లే అవుట్‌లో పరిశీలన

ప్రజాశక్తి-కొడవలూరు: మండల కేంద్రమైన కొడవలూరులోని లే అవుట్ ను కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ గురువారం పరిశీలిం చారు. లే అవుట్ లలో ఇల్లులు నిర్మించుకోకుండా ఖాళీగా ఉన్న ప్లాట్లను ఆయన పరిశీలించారు. ఖాళీగా ఉన్న ప్లాట్లను ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కేటాయి స్తామ న్నారు. ఆయన వెంట కొడవలూరు తహాశీల్దార్ స్ఫూర్తి రెడ్డి, హౌసింగ్ ఏఈ ముక్తార్ బాషా, ఈఆర్ఓ శ్రీనివాసులు ఉన్నారు.

ఎంజి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి:కావలి రూరల్ మండలం, రుద్రకోటలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంజి ఫిల్లింగ్ స్టేషన్ ను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా ౦డ్డి గురువారం ప్రారం భించారు. పెట్రోల్ బంక్ యాజ మాన్యం ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగ దారుల అభిమానాన్ని చూరగొ నాలని, వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరారు.

దాతకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కావలి.

విడవలూరు మండలం, వరిణి గ్రామానికి చెందిన అంధుడు పాటూరు ధనుంజయ్యకు కావలి సంయుక్త సేవా సంస్థ ద్వారా రెండో కంటికి కూడా ఆపరేషన్ చేయి ంచి సాధా రణం చూపును ప్రసాదించడం జరిగింది. ఈసం దర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ అంధుడు ధనుంజయ్యకు రెండు కళ్ల కనిపించక పోవడంతో నెల క్రితం ఒక కంటికి ఆపరేషన్ చేయించా మని ఇప్పుడు మరో కంటికి కూడా,ఆపరేషన్ చేయించి సాధా రణం చూపును ప్రసాదించడం జరిగిందని తెలిపారు. ధనుంజయ్య గురించి తెలియజేసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన దాతలు మార్టూరు పరమేశ్వరి, గంధం. ప్రసన్నాంజ నేయులు, డాక్టర్.డి.కిశోర్ ,గౌ శ్రీ అంజాద్ ఆలీ,ఎం వి ఎన్ ప్రసాద రావు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ బ్రహ్మేశ్వర నాయుడు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందిం చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తకుండా ప్రాథమిక, అత్యవసర వైద్యం అందించేందుకు ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి రమణా రావు, సుధాకర్ రావు, శ్రీధర్ నాయుడు, హెల్త్ సూపర్వైజర్ రమా, హెల్త్ అసిస్టెంట్ వరప్రసాద్, మాధవ, సుజాత, లక్ష్మణ్, మహేష్ ఆశా వాలంటీర్లు రజిని, అనూ హ్య, పారిజాన్, సుభాషిణి లు పాల్గొన్నారు.

700 వెండి డాలర్లు పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు

పెద్ద ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు పెద్ది మారుతీ నాగార్జున, కోడలు సత్యవతి ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు ఆలయంలో 350వెండి డాలర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో చిన్నారులకు అందజేశారు. అదేవిధంగా అంకెం సుబ్రహ్మణ్యం మిత్ర బృందం సహకారంతో కూడా 350 వెండి డాలర్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.

సుబ్బానాయుడుకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి

ఆగ్రోస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా గురువారం బాధ్యతలు చేపట్టిన మాలెపాటి సుబ్బానాయుడును జిల్లా కు చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా రైతు ప్రేమికుడిగా ఉన్న ఆయనను ఈ పదవికిఎంపికచేయడం సముచితం అని జలదంకి మాజీ జెడ్‌పిటిసి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు అభినందనలు తెలిపిన వారిలో, మాజీ మండల ఉపాధ్యక్షుడు మధు, సీనియర్ జర్నలిస్టు జయప్రతాప్ రెడ్డి,గుర్రం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



జనసేన సభ్యత్వ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు

జనసేన అధినేత డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మండలం కంప సముద్రంలోకార్యకర్తలకు జన సేన క్రియా శీలక సభ్యత్వ కిట్ల ను మండల ప్రధాన కార్యదర్శి డబ్బుగొట్టు సునీల్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ దూర దృష్టితో పార్టీ సభ్యత్వం తీసుకున్న సభ్యులకు ప్రమాదవ శాత్తు ఏదైనా జరిగిన వారి కుటుంబానికి రూ.5లక్షలు బీమా భరోసా కల్పిస్తుం దన్నారు. కార్యక్రమం లో జనసేన జనసేన సీనియర్ నాయకులు రాచపాలెం శ్రీనాథ్, ప్రసాద్, రమేష్, పొట్లదుర్తి గిరి బాబు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కోవూరు: ఈ వేసవి సెలవుల్లో పిల్లలకు సంబంధించి విజ్ఞానాన్ని మరింత మెరుగుపరచేందుకు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ సురేంద్ర అన్నారు. కోవూరులోని శాఖ గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు క్విజ్ పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి శిబిరాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని దష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి ఈ శిబిరాలను తమకు అవసరమయ్యే రీతిలో మలుచుకోవాలన్నారు.

Before The Principal Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 683 / 2024

1. The Andhra Pradesh State Road Transport Corporation, Rep. by its District Public Transport Officer, Nellore Region, APSRTC Main Bus Stand, Nellore City, SPSR Nellore Dist.
2. The Depot Manager, APSRTC, Kavali Depot, Kavali Town, SPSR Nellore Dist. - Claimants

Versus

1. Karri Yeddula Seenaiah, (Owner) and 2 others - Respondents

Notice

To,
R2. Sriram Ramarao, (Driver) S/o **Ramaiah,** Driver of Tipper Lorry bearing No.AP39UM6125, Balakrishna Reddy Nagar, Musunuru Village, Kavali Mandal, SPSR Nellore Dist.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే27-05-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.ఉమామహేశ్వర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal District Judge : Nellore
I.A.No. 330/2025
A.S.No. /2025

Chappidi Pavani @ Sunkara Pavani - Petitioner / Appellant

Vs

1. Sunkara Dorasanamma and 2 others - Respondents/Respondents

Notice

To,
R1. Sunkara Dorasanamma, W/o Molakaiah,
R2. Yeturu Nirmalamma, D/o Ramachandra Reddy,
R3. Sunkara Srilakshmi, D/o Sunkara Molakaiah, R1, R2 & R3 are residing at Indupuru Village, Alluru Mandal, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు / అప్పిలెంట్ అప్పిలు దాఖలు చేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ లో మీకు నోటీసు నిమిత్తం **తే16-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వి.నరసింహారావు, బి.ఎ., బి.ఎల్.,
జె.శివయ్య, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు / అప్పిలెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

BEFORE THE HON'BLE SPL. COURT UNDER THE AP PROTECTION OF DEPOSITERS OF FINANCIAL ESTABLISHMENTS ACT, 1999 CUM PRL. DISTRICT AND SESSIONS JUDGE :: GUNTUR
Crimp.No.913/2024 IN CC No. 11/2021
(Cr.No.89/12 Ongole 1st Town P.S)

Between:
Sri. Pedamallu Krishna Kalyan....Petitioner / Auction purchaser / 3rd party
And
Competent Authority Addl. Driector General of Police CBCI, Govt. of AP and 38 Others. ....Respondents

To,
R-10: Kodi Sudheer Babu
S/o. Subramanyam,R/o.H.No.. 26-362, B.V.Nagar, Raju Complex, Nellore.

ఇందలి పై నెంబర్ కేసులోని 10వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు నుండి నోటిసులు పంపినను మీరు తీసుకొనకుండా కావలెనని కాలయాపన చేయుచు న్నందున ఈ వార్తా పత్రిక ద్వారా ఈ కేసు వాయిదా విషయం మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం 10-06-2025వ తేదీన మీరు గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టు ఎదుట ఉ.గం10.30ని.లకు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేని యెడల సదరు కేసు లోని పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 10-06-2025

పి. రాజారావు,
పిటిషనర్ తరుపున న్యాయవాది,
గుంటూరు,
సెల్: **9985569554, 9490187849**

In the Court of the Principal District Judge : Nellore
I.A.No. 215 / 2024
A.S.No. /2024

Posamreddy Kusuma @ Posinareddy Kusuma - Petitioner/Appellant

Vs

Siddareddy Ramana Reddy - Respondent / Respondent

Notice to Respondent

Siddareddy Ramana Reddy,
S/o **S.Malla Reddy,**
Property Owner, Cheppala Factory Centre, Balaji Nagar, Nellore City.

పై నెంబరున పిటిషనరు/అప్పిలెంటు మీ మీద పై వారికోర్టులో అప్పిల్ దాఖలు చేయుటలో ఆలస్యము జరిగినది. ఆలస్యమును మన్నించమని ఐ.ఎ.నెం. 215/2024 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-6-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

చుండూరి శ్రీ హరినారాయణ రావు,
బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్ / అప్పిలెంట్ తరపు న్యాయవాది,
నెల్లూరు.